



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబర్ 28, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

ఫాంహౌస్ ఎవరిదైనా వదలొద్దు: కిషన్‌రెడ్డి
బావమరిది ఫంక్షన్‌కి కేటీఆర్ వెళ్లలేదా?
సుద్దపూస.. ఇప్పుడేమంటాడో?: సంజయ్
కేటీఆర్ బావమరిది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?
పోలీసులే టిల్లును తప్పించారు: బండి సంజయ్
రేవంత్, కేటీఆర్ కుమ్మక్కయ్యారు: రఘునందన్

2లో



2లో

## ఆమ్రపాలికి పోస్టింగ్ ఇచ్చిన ఏపీ ప్రభుత్వం

ఇటీవల తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి
తాజాగా ఏపీ టూరిజం డిపార్ట్ మెంట్ లో పోస్టింగ్
ఏపీ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్ పర్సన్, ఎండీగా నియామకం
వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ లకు కూడా పోస్టింగ్



2లో

## ‘సాగర్’ రెండు గేట్ల నుంచి నీటి విడుదల

589.70 అడుగులున్న ప్రాజెక్టు నీటిమట్టం
‘పులిచింతల’ 2 గేట్ల నుంచి నీటి విడుదల
కృష్ణా, తుంగభద్ర నదులకు తగ్గిన వరద



# మూసీ ప్రక్షాళన ఆగదు..

**ఎన్ని శక్తులు అడ్డుపడినా ఆ బాధ్యత కాంగ్రెస్‌దే.. పునరుజ్జీవానికి యాదవులు సహకరించాలి**


**ఇకపై అధికారికంగా సదర్ సమ్మేళనం.. సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, అక్టోబరు 27 : మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ఇందుకు యాదవ సోదరులు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ సమ్మేళనానికి రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇకపై ప్రతి ఏడాది సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు. కులీ కుతుబ్ షాహీ, నిజాంల కాలం నుంచి నగర నిర్మాణం, అభివృద్ధిలో యాదవులు మూల పురుషులుగా ఉన్నారని, మూసీలో గడ్డి చేలు యాదవ సోదరులవే అని ఆయన గుర్తు చేశారు. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం

(మిగతా 2వ పేజీలో)

# రియల్ వ్యాపారం కోసమే మూసీ డ్రామా

పునరుజ్జీవం పేరిట కాంగ్రెస్ దోపిడీ
పథకాలకు పైసల్లేవంటున్న సర్కార్‌కు
‘మూసీ’కి లక్షన్నర కోట్లు ఎక్కడివి?: కేటీఆర్



మల్లాపూర్, అక్టోబరు 27: “రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం పేరిట డ్రామా ఆడుతున్నారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోపిడీకి సిద్ధమైంది. మూసీ బ్యూటిఫికేషన్‌కు మేము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కు మాత్రమే వ్యతిరేకం” అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆదివారం నాచారం ఎస్టీపీని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంతో ఉందని, రూ.20వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రచించామని చెప్పారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటోందని, దీని వెనుక ఢిల్లీకి మూటలు పంపడమే లక్ష్యంగా ఉన్నట్లు

(మిగతా 2వ పేజీలో)

# రాజ్ పాకాల ఇంట్లో పార్టీపై పోలీసుల దాడి







కేటీఆర్ బావమరిదికి చెందిన ఇంట్లో అనుమతి లేకుండా లిక్కర్ పార్టీ

శనివారం రాత్రి దాడి చేసిన ఎస్ఓటీ, ఎక్సైజ్ పోలీసులు

డ్యూటీ ఫ్రీ విదేశీ మద్యంతోపాటు స్థానిక లిక్కర్ స్వాధీనం



2లో

## డిజిటల్ అరెస్టు.. అబద్ధం


చట్టంలో అసలు ఆ ప్రక్రియ లేనే లేదు
ఏ ప్రభుత్వ సంస్థా ప్రజల్ని బెదిరించదు
ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడొద్దు
ఆగి.. ఆలోచించి.. నిర్ణయం తీసుకోవాలి
‘మన్ కీ బాత్’లో ప్రజలకు ప్రధాని పిలుపు

# 'సాగర్' రెండు గేట్ల నుంచి నీటి విడుదల

## 589.70 అడుగులున్న ప్రాజెక్టు నీటిమట్టం

## 'పులిచింతల' 2 గేట్ల నుంచి నీటి విడుదల

## కృష్ణా, తుంగభద్ర నదులకు తగ్గిన వరద



నాగార్జునసాగర్ , అక్టోబరు 27 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండు గేట్ల నుంచి రెండ్రోజులుగా నీరు విడుదలవుతోంది. ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 67,403 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదులుతున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 589.70 అడుగులుగా ఉంది. సాగర్ కుడి, ఎడమకాల్వలు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, ఎస్‌ఎల్‌బీసీ, వరదకాల్వ, రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 64,472 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 67,403 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ఇక 645 అడుగుల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 643.80 అడుగులు ఉంది. ఆదివారం సాయంత్రానికి 702.69 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. రెండు రోజులుగా ఒక గేటు నుంచి నీటిని విడుదల చేస్తుండగా.. ఆదివారం మూడో నంబర్ గేటును అడుగుమేర ఎత్తి 650.34 క్యూసెక్కుల నీటిని.. సీపేజీ, లీకేజీలు, ఆవిరి రూపంలో 53.35 క్యూసెక్కుల నీరు కలిసి మొత్తం 703.69 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కొనసాగుతుంది. కాగా పులిచింతల ప్రాజెక్టు 2 గేట్ల ద్వారా 28,222 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 173.52అడుగులు ఉంది. మరోవైపు కర్ణాటకలో వర్షాలు తగ్గిపోవడంతో కృష్ణా, తుంగభద్ర నదులకు వరద తగ్గుతోంది. ఆదివారం జూరాల కు 47వేల క్యూసెక్కుల వరద వస్తుండగా, 4గేట్ల ద్వారా 16వేల క్యూసెక్కులు, జల విద్యుదుత్పత్తి ద్వారా 38,043క్యూసెక్కుల నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కు 17వేలక్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, గేట్లను మూసివేసి జల విద్యుదుత్పత్తి ద్వారా 5వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 72వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, జల విద్యుదుత్పత్తి ద్వారా 67వేల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

హైదరాబాద్/గజ్వేల్, అక్టోబరు 27 : జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫాంహౌస్ ఎవరిదైనా దర్యాప్తు జరపాల్సిందేనన్నారు. రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు జరగాలని, చట్టాన్ని తనపని తాను చేసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించారు. దొంగ వీడియోలు తీసి దేశవ్యాప్తంగా జడ్జిలకు పంపిన చరిత్ర ఉన్న బీఆర్‌ఎస్ కూడా ఇప్పుడు తమపై డ్రగ్స్ కేసులు అక్రమంగా పెడుతున్నారంటూ పెడబొబ్బలు పెడుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఫాంహౌస్ ఫైల్స్ పేరిట ఐదు గంటల పాటు సినిమా చూపించారని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు సామూహికంగా దోచుకుంటున్నారని, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన పది నెలల్లో జరిగిన ఒప్పందాలు, చేసిన అప్పులు, ఆస్తుల వివరాలతో మొత్తం ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క హామీని కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం, లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామంటూ ఎగిరెగిరి పడుతోందని దుయ్యబట్టారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందంటూ కేసీఆర్ పదేళ్లు మాట్లాడగా.. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అదే పల్లవి ఎత్తుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

### సుద్దపూస.. ఇప్పుడేమంటాడో..?: సంజయ్

జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్విటర్ టిల్లు సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని, ఈ కేసు నుంచి ట్విటర్ టిల్లును, ఆయన కుటుంబ సభ్యులను తప్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీసీ ఫుటేజీలను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. ట్విటర్ టిల్లు బామ్మర్ది ఫాంహౌస్ 'రేవ్ పార్టీ' కేసును నీరుగార్చే కుట్ర మొదలైందని సంజయ్ ఓ ప్రకటనలో ఆరోపించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వాళ్లు కూడా ఈ పార్టీలో ఉన్నట్లు తెలిసిందని.. కొందరు పోలీసులు కావాలనే టిల్లును తప్పించారని ఆరోపించారు. హోంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఒక్కటేనని తాము చెబుతున్నది నిజమేనని మరోసారి రుజువైందన్నారు. "తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనలన్నీ డొల్లేనా? డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. "అక్రమ నిర్మాణాలంటూ పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన ట్విటర్ టిల్లు ఫాంహౌసను ఇంతకాలం ఎందుకు కూల్చలేదు? జన్వాడ ఫాంహౌసలో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హోటల్‌కు తరలించారు. ఈ విషయం తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? టిల్లు బామ్మర్ది ఫాంహౌసలో జరిగిన రేవ్ పార్టీలో ఆయన కుటుంబ సభ్యులున్నా ఉద్దేశపూర్వకంగా తప్పించారు. డ్రగ్స్ దొంగలు పారిపోయేలా చేశారు. దానికి సహకరించిన వ్యక్తులెవరు? ఇది పక్కా డ్రగ్స్ పార్టీయే. ట్విటర్ టిల్లు.. ఏమీ ఎరగనట్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపితే ఆయన చావు తెలివి తేటలు బయటపడతాయి" అని సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలన్నారు. "మీ సొంత బామ్మర్ది ఇంటి ఫంక్షన్ జరిగితే.. నువ్వు వెళ్లలేదంటే నమ్మేదెలా? ఆ ఫంక్షన్‌కు నీతోపాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వెళ్లారా? లేదా? నువ్వే సొంతంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లింది నిజమా? కాదా?" చెప్పాలంటూ సంజయ్.. కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ తన ఫ్యామిలీని అడ్డుపెట్టుకుని అక్కడి నుంచి తప్పించుకున్నది నిజమా కాదా? చెప్పాలని డిమాండ్ చేశారు. మీ బామ్మర్ది ఫంక్షన్‌కు తెలంగాణవాదానికి ముడిపెడతావేంటి? దీని వెనక మతలబేంటి? మామూలు ఫంక్షన్ అయితే డీజీపీతో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? అని నిలదీశారు.

### ఫాంహౌస్ సీసీ ఫుటేజీ బయటపెట్టాలి

జన్వాడ ఫాంహౌస్ సీసీ ఫుటేజీ బయటపెట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీనో లేక 'రావు'ల పార్టీనో జరిగినట్లు తెలిసిందని, ఈ ఫాంహౌస్ సీసీ ఫుటేజీని పోలీసులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ వారాంతాలు వచ్చాయంటే రేవ్ పార్టీలని, రావు పార్టీలని.. విదేశీ మద్యంతో పాటు కొకైన్, డ్రగ్స్ తీసుకొచ్చి డ్రగ్స్ మాఫియాను పెంపొందిస్తున్నారని ఆరోపించారు. జన్వాడ ఫాంహౌసలో వీఐపీల పిల్లలు ఉన్నారని వార్తలు వస్తున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి వారితో కుమ్మక్కు కాకపోతే వెంటనే సీసీటీవీ ఫుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# డిజిటల్ అరెస్టు.. అబద్ధం

**చట్టంలో అసలు ఆ ప్రక్రియ లేనే లేదు**

**ఏ ప్రభుత్వ సంస్థా ప్రజల్ని బెదిరించదు**

**ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడొద్దు**

**ఆగి.. ఆలోచించి.. నిర్ణయం తీసుకోవాలి**


**'మన్ కీ బాత్'లో ప్రజలకు ప్రధాని పిలుపు**

**సైబర్‌నేరాలపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్**

**చేసిన ట్వీట్‌ను ప్రస్తావించిన మోదీ**

**సిద్దిపేట జిల్లా చేర్యాల నకాశీ కళాకారుడు**

**ధనాలకోట వైకుంఠంపై ప్రశంసలు జల్లు**



న్యూఢిల్లీ, హైదరాబాద్ సిటీ, చేర్యాల, అక్టోబరు 27 (ఆంధ్రజ్యోతి): ఈ రోజుల్లో సైబర్ నేరాలు ప్రధాన సమస్యగా మారాయని ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు మరింత అవగాహన అవసరమన్నారు. మోసగాళ్లు తాము పోలీసులుగా, సీబీఐ, ఆర్‌బీఐ, నార్కోటిక్స్ అధికారులుగా పరిచయం చేసుకొని వ్యక్తిగత సమాచారాన్ని రాబడతారని, తర్వాత ఆలోచించే సమయం కూడా ఇవ్వకుండా నిర్ణీత సమయంలోగా డబ్బులు చెల్లించాలని భయపెడుతూ ఒత్తిడి చేస్తారని తెలిపారు. ఆదివారం ప్రసారమైన 115వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ సైబర్ నేరాల అంశాన్ని ప్రస్తావించారు. సైబర్ దాడుల నుంచి ప్రజలను కాపాడేందుకు అనేక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ మోసాల బారిన పడకుండా ఉండేందుకు 'ఆగి... ఆలోచించి... ఆ తర్వాత నిర్ణయించండి..' అనే మూడు అంచెల విధానాన్ని పాటించాలని ప్రజలకు సూచించారు. 'చట్టంలో డిజిటల్ అరెస్టు వంటి ప్రక్రియ లేనేలేదు. ఇది నేరగాళ్ల ముఠా చేసే మోసం. ఏ ప్రభుత్వ సంస్థా మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేయదు. ఫోన్లు చేసి డబ్బులు చెల్లించాలని బెదిరించదు. ప్రశాంతంగా ఆలోచించండి... వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దు.. వీలైతే స్క్రీన్ షాట్ తీసుకోండి. ఆ కాల్‌ను రికార్డు చేయండి. ప్రభుత్వ సంస్థలు ఎవరినీ బెదిరించవని గుర్తుంచుకోండి... ఇలాంటి పరిస్థితి ఎదురైతే వెంటనే నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ (1930)కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి' అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా టీజీఎసఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ గతంలో సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చేసిన ఒక ట్వీట్‌ను ప్రధాని ప్రస్తావించారు. కర్ణాటకకు చెందిన సందీప్ పాటిల్.. తనకు వీడియో కాల్ చేసిన సైబర్ నేరగాళ్ల బారినపడకుండా తప్పించుకోవటమేగాక వారి ప్రయత్నాన్ని వీడియో రికార్డ్ చేశాడు. ఈ వీడియోను సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేసి ఈతరహా మోసాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ట్వీట్‌ను ప్రధాని ప్రస్తావించటమేగాక పాటిల్ ధైర్యాన్ని మెచ్చుకున్నారు. దీనిపై ప్రధానికి సజ్జనార్ ధన్యవాదాలు తెలిపారు. యానిమేషన్ ప్రపంచంలో కొత్త విప్లవానికి నాంది పలికేదిశగా భారత్ ముందుకెళ్తోందని ప్రధాని చెప్పారు. దేశాన్ని యానిమేషన్ పవర్ హౌస్‌గా మార్చేందుకు సహకరించాలన్నారు. భారత్‌లోని యానిమేషన్ సిరీసలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందంటూ.. 'చోటా భీమ్', 'హనుమాన్', 'మోటు-పట్లూ..'వంటి సిరీసలను గుర్తుచేశారు. యానిమేషన్ ప్రపంచంలో 'మేడిన్ ఇండియా', 'మేడ్ బై ఇండియన్స్' ప్రతిచోటా కనిపిస్తాయన్నారు.

### 50 ఏళ్లుగా ధనాలకోట వైకుంఠం కృషి...

చేతివృత్తుల కళారంగాల్లో కృషి చేస్తున్న పలువురిని ప్రధాని ప్రశంసించారు. సిద్దిపేట జిల్లా చేర్యాల నకాశీ చిత్రకళను ప్రస్తావించారు. నకాశీ కళాకారుడైన ధనాలకోట వెంకటరామయ్య చిన్నకుమారుడు ధనాలకోట వైకుంఠం 50ఏళ్లుగా చేర్యాల జానపద, చిత్రకళను ప్రాచుర్యంలోకి తీసుకువస్తున్నారని, అరుదైన కళ పరిరక్షణలో ఆయన కృషి అద్భుతమని మోదీ కొనియాడారు. చేర్యాల పెయింటింగ్స్ ప్రత్యేకమని, స్క్రోల్ రూపంలో కథలను కళ్లకు కట్టినట్లుగా ముందుకు తీసుకువస్తాయని, వీటిలో మన చరిత్ర, పురాణాల గురించి ఉంటుందన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్‌కు చెందిన బుట్లూరామ్ మాత్రాజీ అబూజ్ మాడియా తెగకు చెందిన జానపద కళలను సంరక్షించటానికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు.

# మూసీ ప్రక్షాళన ఆగదు..

తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని రేవంత్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినా యాదవ సోదరుల నాయకత్వం ఉండాలని, ఆయన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపామని రేవంత్ తెలిపారు. యాదవులకు రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉండాలని, సోనియా, రాహుల్‌ను ఒప్పించి అనిల్‌కు అవకాశం కల్పించామన్నారు. ముస్ముందు యాదవ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. యాదవులకు ఏ అవసరం వచ్చినా.. ప్రభుత్వం అండ అవసరమని భావించినా.. స్వేచ్ఛగా తన దగ్గరకు రావాలని రేవంత్ సూచించారు. లక్ష్మీపూజ సందర్భంగా సదర్ ఉత్సవాలు నిర్వహించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమన్నారు. పశు సంపదను దేవుళ్లతో సమానంగా పూజిస్తోన్న సంస్కృతి దేశానికి ఆదర్శమని రేవంత్ చెప్పారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### స్టెప్పులేసిన రేవంత్‌రెడ్డి

సదర్ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి స్టెప్పులేశారు. యాదవ సోదరుల విజ్ఞప్తి మేరకు అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్‌లతో కలిసి చేతిలో హాకీ స్టిక్ పట్టుకొని నృత్యం చేశారు. సమ్మేళనంలో పాల్గొన్న వారు కూడా హుషారుగా స్టెప్పులేశారు.

### ధర్నాచౌక్‌లో సదర్ ఉత్సవాలు

ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా దున్నపోతుల విన్యాసాలు, యాదవ సోదరుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యాదవుల పాటలు, నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఇందిరాపార్కు ధర్నా చౌక్ హోరెత్తింది.

## గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు: డిప్యూటీ సీఎం పవన్

రాష్ట్రంలో జరిగే ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేస్తుండాలని ఆదేశించారు. ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు అని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతపై అధికారులు నిన్న తనిఖీలు చేశారు. పనుల తనిఖీపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, ఇతర అధికారులతో పవన్ కల్యాణ్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు.

## ఆమ్రపాలికి పోస్టింగ్ ఇచ్చిన ఏపీ ప్రభుత్వం

**ఇటీవల తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి**

**తాజాగా ఏపీ టూరిజం డిపార్ట్ మెంట్ లో పోస్టింగ్**

**ఏపీ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్ పర్సన్, ఎండీగా నియామకం**

**వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ లకు కూడా పోస్టింగ్**

ఇటీవల తెలంగాణ నుంచి రిలీవ్ అయి ఏపీకి వచ్చిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి కూటమి ప్రభుత్వం తాజాగా పోస్టింగ్ ఇచ్చింది. ఆమ్రపాలిని ఏపీ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్ పర్సన్, ఎండీగా నియమించింది. అంతేకాదు, ఏపీ పర్యాటక సంస్థ సీఈవోగా ఆమ్రపాలికి పూర్తి స్థాయిలో అదనపు బాధ్యతలు కేటాయించారు. ఈ మేరకు ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల తెలంగాణ నుంచి పలువురు ఐఏఎస్ లు ఏపీకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆమ్రపాలితో పాటు వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కూడా ఏపీలో రిపోర్ట్ చేశారు. వారికి కూడా ఇవాళ పోస్టింగ్ లు ఇచ్చారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గా వాకాటి కరుణను నియమించారు. వాకాటి కరుణకు నేషనల్ హెల్త్ మిషనర్ డైరెక్టర్ గానూ అదనపు బాధ్యతలు కేటాయించారు. వాణీ ప్రసాద్ ను కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. వీరితోపాటు ప్రస్తుతం పురావస్తు శాఖ కమిషనర్ గా పనిచేస్తున్న జి. వాణీ మోహన్‌ను సాధారణ పరిపాలన శాఖలో సర్వీస్ వ్యవహారాల ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు.

## రియల్ వ్యాపారం కోసమే మూసీ డ్రామా

కనిపిస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎస్టీపీల (మురుగు నీటి శుద్ధి కేంద్రాలు) వల్ల మురుగు నీరు శుద్ధి అవుతోందన్నారు. అప్పుడు ఎస్టీపీల కోసం సుమారు రూ.4వేల కోట్లు నిధులు కేటాయించామని, ఆనా డు నిర్మించిన ఎస్టీపీలనే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారన్నారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవని మంత్రులు అంటున్నారని, అలాంటప్పుడు మూసీ పునరుజ్జీవనానికి రూ.లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల అమలుపై నోరెత్తని కాంగ్రెస్ ప్రభుత్వం.. మూసీ అభివృద్ధి గురించి ప్రయత్నాలు చేస్తోందని, దీని వెనక ఉన్న విషయమేంటో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## మూసీ ప్రక్షాళనతోనే భావితరాలకు మనుగడ

### భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి



మోత్కూరు/శాలిగౌరారం, అక్టోబరు 27 : మూసీ నదిని ప్రక్షాళన చేస్తేనే భావితరాలకు మనుగడ ఉంటుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళనకు మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయికుంటలోని మూసీ వంతెనపై తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అధ్యక్షతన నిర్వహించిన రైతుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళనను బీఆర్‌ఎస్, బీజేపీలు రాజకీయ కుట్రతో అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. భావితరాల మనుగడ కోసం ఆత్మవిమర్శ చేసుకుని ప్రక్షాళనకు మద్దతుగా ఉండాలన్నారు. ప్రభుత్వం చేస్తున్నది మూసీ నది సుందరీకరణ కాదని, మూసీ పునరుజ్జీవం కోసం, మూసీ మురికి నుంచి ప్రజలను విముక్తి చేయడానికి భగీరథ ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతుంటే దరిద్రపు ఆలోచనలతో బీఆర్‌ఎస్, బీజేపీ విషప్రచారం చేస్తున్నాయన్నారు. సోషల్ మీడియాలో చిల్లర ప్రసంగాలు, ప్రచారాలు మానుకోవాలన్నారు. తాము ముగ్గురం ఈ ప్రాంతానికి చెందినవారమేనని, తమ చిన్నతనంలో మూసీలో చెలిమెలు తీసుకుని మంచినీరు తాగేవారమని, ఈ నీటిలో ఈత కొట్టేవారమని, ఇప్పుడు దుస్తులు కూడా ఉతకలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రక్షాళనకు సిద్ధమయ్యారన్నారు.

## మెట్రో విస్తరణకు క్యాబినెట్ ఆమోదం అర్షనీయం: బండారు సుధాకర్ రెడ్డి



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ నగర్

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మెట్రో విస్తరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం అర్షణీయమని అన్నారు శ్రీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్ అధినేత బండారు సుధాకర్ రెడ్డి హైదరాబాద్ మెట్రో రైల్ మార్గం విస్తరణకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు, ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు, ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు విస్తరించేందుకు ఆమోదం తెలపడం హర్షిని ఏమని అన్నారు

## తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా అధ్యక్షునిగా సింగం కృష్ణ ఎన్నిక

### నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

సంస్థాన్ నారాయణపురం,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సంస్థన్ నారాయణపురంలో నిర్వ హించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ సా మాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామము నారాయణపురం ,మండలం నారాయణపురం నివాసి సింగం కృష్ణని నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా సంస్థకు విశేషమైన కృషి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,దువ్వ నవీన్,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, శ్రీరామ్ నరసింహ,జగన్,రేవనపల్లి బుగ్గ రాములు,గజం శ్రవణ్,పల్లె వెంకట్ రెడ్డి,దోటీ రమేష్, బొల్లేపల్లి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే జిల్లాస్థాయి పాఠశాలల వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 27:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించి బాలికలతో కలసి వాలిబాల్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతో పాటు ఇలాంటి క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు నిర్వహించడం వలన వారిలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడ నైపుణ్యం కూడా పెరుగుతుందని అన్నారు. బాలికలను ఇలాంటి క్రీడల్లో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని వారు సంకల్పిస్తే ఏదైనా సాధించగలరన్నారు. కార్యక్రమంలో గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ సంధ్య, ప్రిన్సిపాల్ ఉమాదేవి, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలుకూరు సత్యనారాయణ, సజ్జల రవీందర్ రెడ్డి, భిమ్లా, , బిఎల్ఆర్ బ్రదర్స్, ఉపాధ్యా యులు, విద్యార్థినిలు పాల్గొన్నారు..



## కొత్తపల్లి గ్రామ సర్వేనెంబర్ 66 ,67 పట్టాలను రద్దు చేయడం హర్షణీయం,

మిర్యాలగూడ అక్టోబర్ 27:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 66, 67లోని సీలింగ్ ఖబ్జాల పట్టాలను రద్దు హర్షనీయమని, కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, ఎంపిటీసిల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి కోరారు. విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సీలింగ్, అసైన్డ్ భూములు కొనడం, అమ్మడం నేరమని తెలిసి కూడ అధికారంలో ఉన్నాం మమ్ముల ఎవరేమి చేస్తారని గట్టి నమ్మకంతో కొన్నారని, తాను కాంగ్రెస్ నాయకుడిగా ఈ విషయం ప్రజలకు తెలియ జేస్తే బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనను అరెస్టు చేయించి జైలులో పెట్టారన్నారు. ప్రస్తుతం ఆ పట్టాలను దామరచర్ల తహసీల్దార్ రద్దు చేస్తే బిఆర్ఎస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని, చట్టబద్ధంగా కోన్నామని బుకాయిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. నియోజకవర్గం కబ్జాలకు గురైన సీలింగ్, ప్రభుత్వ భూములను సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# ఉద్యృత ఉద్యమాలతోనే బీసీ మహిళల హక్కులు సాధ్యం

### మహిళలనకు రాజ్యాధికారంగా సమాన వాటా కల్పిస్తాం

### మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాసు సురేష్

హనుమకొండ వార్త మిర్రర్ ప్రతినిధి....మహిళలు రాజకీయంగా రాణించకపోవడం వలనే ప్రస్తుత రాజకీయాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, బీసీ మహిళలు రాజకీయ ప్రాతినిధ్యాన్ని సాదించిన నాడే సమాజం,రాజకీయ వ్యవస్థ మెరుగుపడుతుందని బిసి రాజ్యాధికార సమితి దాసు సురేష్ తెలిపారు. హనుమకొండలోని మచిలీ బజార్లో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయులు ఏరుకొండ హైమావతి నేతృత్వంలో జరిగిన “బిసి మహిళా రాజ్యాధికార సదస్సుకు” ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలు హాజరు అయ్యారు. తమకు రాజకీయ వాటా,కోటా కావాలని మహిళలు సామూహికంగా నినదించారు.. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటాకై ఢిల్లీ కోటను సైతం ఢీకొంటామని ప్రతినబూనారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దాసు సురేష్ మాట్లాడుతూ బీసీ మహిళలు రాజకీయంగా ఉద్యమించనంత కాలం వంట ఇంటికి పరిమితమయ్యే ప్రమాదం ఉందనీ, పోరాడితే మహిళలు మగవారి కంటే రాజకీయాల్లో అద్భుతంగా రాణించగలుగుతారని పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ, రాణి రుద్రమదేవి ,సమ్మక్క సారలక్కలు పుట్టిన నేలపై మహిళా సాధికారతకు తిరుగులేదన్నారు . పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు ఇక్కడ బీసీ మహిళలు ఏ మాత్రం తక్కువ కాదన్నారు. మహిళల హక్కులను కాలరాస్తున్న ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తమ శక్తిని చాటే సమయం బీసీ మహిళలకు ఆసన్నమైందని తెలిపారు బీసీ మహిళల నాయకత్వ ఎదుగుదలకు బీసీ రాజ్యాధికార సమితి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.. గల్లీ నుండి ఢిల్లీ వరకు మహిళా నాయకత్వాన్ని ముందుకు నడపడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో



మహిళా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కత్తుల కవిత మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మహిళలు ఏకం అవ్వాలని బీసీ మహిళలు ఉద్యమిస్తే ఏదైనా సాధ్యమేనని పేర్కొన్నారు.. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగంధర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ మహిళల నాయకత్వం ఏ మూలన ఉన్న ముందుకు నడిపే విధంగా జిల్లా కమిటీ పని చేస్తుందని స్థానికంగా మహిళలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తన కమిటీ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వీరబోయిన తిరుపతి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలు ఎంతో వారి వాటా రాజకీయంగా దక్కాలని , బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ అమలు కావాలనీ, బీసీల హక్కులకై అందరూ పోరాడాలని ఇందుకు మహిళా చైతన్యమే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరు రమేష్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల శ్రీనివాస్ , దామర కొండ కొమురయ్య , పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## ప్రీ స్కూల్ మెటీరియల్ అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చేది ఎప్పుడో

మిర్యాలగూడ అక్టోబర్ 27:-( వార్త మిర్రర్ ప్రతినిధి) అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయిన ప్రీ స్కూల్ మెటీరియల్ ఇంకా ఐసీడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లోనే, అంగన్వాడి కేంద్రాల్లోనే మూలుగుతున్నాయి. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్యనందించే కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ మెటీరియల్ పంపిణీ. మిర్యాలగూడ, దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో ప్రాథమిక పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడిల పిల్లల కోసం రీడింగ్ మాట్, రౌండ్ టేబుల్స్, బుక్స్ స్టాండ్, యూనిఫాం దుస్తులు దామరచర్లలోని 180, మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోని 70 అంగన్వాడి కేంద్రాలకు అందించడంలో భాగంగా మెటీరియల్ వచ్చింది, ఉపయోగంలోకి రాలేదు. వృధాగా ఉన్న మెటీరియల్ ను ఎప్పుడు పంపిణీ చేస్తారు, ఉపయోగంలోకి తీసుకు వస్తారు అని ఆయా ప్రాజెక్టు ఆఫీసర్ల ఆర్.మమత, ఎన్.చంద్రకళలను ప్రశ్నించగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సిఎం ఎ. రేవంత్ రెడ్డి, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు త్వరలో పంపిణీ చేస్తారని తెలిపారు.



## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన..ద్యాప నిఖిల్ రెడ్డి.

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం జకినాలపల్లి గ్రామం అమ్మ పెల్లి తండా కి చెందిన రామవత్ దేవిలి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. మండల ఆపద్బాంధవుడు, పేద వర్గాల ఆశాజ్యోతి మాధారం మజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి రూ”5000 మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచి శీను నాయక్, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, మేఘావత్ దేవిలాల్ భాస్కర్, పుణ్య లింగమయ్య,రాములు, చిన్న వేంకటయ్య,హరి కిషన్ రమేష్ సోమ్లా తదితరులు పాల్గొనడం జరిగింది.



## చండూరు మున్సిపాలిటీలో అత్యధిక సభ్యత్వాలు చేసిన బిజెపి

### పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ను సన్మానించిన గూడూరు నారాయణరెడ్డి.

చండూరు వార్తా మిర్రర్ ప్రతినిధి....చండూరు మున్సిపల్ పట్టణంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు ఇచ్చిన పిలుపు మేరకు నూటికి నూరు శాతం సభ్యత్వం పూర్తి చేసినందుకుగాను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం క్రియాశీలక, సాధారణ సభ్యత్వ నమోదు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం, చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తడకమల్ల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి పర్సనబోయిన శ్రీను , ఎస్సీ మోర్చ మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్, రామ్ శెట్టి కిరణ్, చిట్టిపోలు వెంకటేశం, బోయపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

### - బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి.

కల్వకుర్తి. ఊర్కొండ అక్టోబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన మల్లకిడీ యాదయ్య (50) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.బిజెపి బొమ్మరాజుపల్లి మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటి అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ”5000 రూపాయలు గ్రామ నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల యువనాయకులు చెరుకు వెంకటేష్,ఆరంపల్లి సత్యనారాయణ,కుమ్మరి ఆంజనేయులు,కోమల ప్రభాస్ రాజు శ్రీనివాస్ రెడ్డి, వాటం అంజనేయులు,బి తిరుపతయ్య,గోవింద విజయ్ మురుగని సాయి యాదవ్ చలమల రాఘవేందర్ గౌడ్, తల్లోజు పాండు చారి,జెనిగే ఆంజనేయులు,జోలం భాస్కర్ యాదవ్, మాడచర్ల చంద్రకాంత్,జోలం శ్రీకాంత్, మండల శివ చలమల ఆంజనేయులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద యువకునికి చేయుత అందించిన యువ నేత సూతరి తిరుపతి రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు ఇబ్రహీం ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి తీవ్ర గాయలై ఓం సాయి హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. వారి ఆర్థిక పరిస్థితి చూసి చలించి కులమత భేదాలు లెకుండా యువతకు మార్గదర్శకులగా నిలిచి పిలువగానే అందరికీ అందుబాటులో వుండే యువ నాయకుడు సూతరి తిరుపతి రెడ్డి తన వంతు ఆర్థిక సహాయాన్ని ఐదువేల రూపాయలను వారి కుటుంబ సబ్యులకు అందజేసినారు, ఇలాంటి సేవకార్యక్రమాలలో ముందుండే వీరిని మిత్రులు లోకిని రాజేందర్, వేల్పుల ప్రవీణ్, జాన గోపి, నర్మెట అనిల్ , మరియు గ్రామ ప్రజలు అభినందించారు.



## మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి అక్టోబర్ 27 వార్త మిర్రర్ :

చింతపల్లి మండల కేంద్రంలోని వనస్థలిపురం వద్ద ప్రసిద్ధ హాస్పిటల్ వారి సారథ్యంలో మెగా హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని మెగా క్యాంప్ వారు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూలి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వృద్ధులు వికలాంగులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఈ మెగా క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రసిద్ధి హాస్పిటల్ చైర్మన్ కి కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి జెడ్పీటీసీ హరి నాయక్, పీఏసీఎస్ చైర్మన్లు వెంకటయ్య, మాజి సర్పంచ్ గిరి,గోవింద్, క్యాంప్ బృందం,యువజన విభాగ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో ఐఎన్టీయూసీ 327 యూనియన్ లో చేరికలు

కల్వకుర్తి అక్టోబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో 327 యూనియన్ లో చేరికలు కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఐఎన్టీయూసీ, 327 యూనియన్ లో చేరారు. 1104 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు,సభ్యులు శ్రీనివాస్ తదితరులకు ఎమ్మెల్యే ఐఎన్టియుసి కండువా వేసి యూనియన్ లోకి సాధనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మయ్య, శ్రీనివాసులు, శ్రీధర్ చారి, కొమ్ము కృష్ణ, ప్రసాద్, రాఘవేందర్, కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఆంజనేయులు, జిల్లెల్ల రాములు, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్



## ధర్మారావుపేట వాసికి ఓయూ డాక్టరేట్

ఖానాపురం, అక్టోబర్ 27(వార్త మిర్రర్):ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామనికి చెందిన రుక్సానా ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకున్నారు. "కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ కంపెనీస్" అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ శంకరయ్య పర్యవేక్షణలో పరిశోధన చేసారు.వారి పరిశోధనలో పర్యావరణ హితం కోసం పర్యావరణం కి కార్పొరేషన్ కంపెనీలు తీసుకుంటున్న చర్యలు తెలుపుతూ భవిష్యత్ లో పర్యావరణ పరిరక్షణకు కంపెనీలు నిర్వర్తించాల్సిన చర్యల్ని సలహాలుగా అందించారు.ఈ నెల 25 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం లో జరిగిన మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులై కామర్స్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఐదు సంవత్సరాల కృషి చేసి అవార్డ్ అందుకున్న డాక్టర్ రుక్సానా మొహమ్మద్ ని చైర్మెన్, డిపార్ట్మెంట్ హెడ్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు అభినందించారు.పారిశ్రామిక అభివృద్ధి అతివేగంగా జరుగుతున్న నేటి సమాజంలో పర్యావరణ హితం కోసం ఇలాంటి పరిశోధనలు ఎంతో ఉపకరిస్తాయని సమావేశానికి హాజరైన పలువురు ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు.గ్రామ స్థాయి నుండి ఒక మహిళా ఉన్నత చదువులు చదవడం భావి తరాలకు స్ఫూర్తి కావాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## ఊరురా సంత్ గాడ్గే బాబా మహారాజ్ విగ్రహాలు ప్రతిష్ఠించాలి ?నడిమింటి శ్రీనివాస్

### స్వచ్ఛ భారత్ పితామహుడు గాడ్గే బాబాకు భారత రత్న అవార్డు ఇవ్వాలి ? గోపి రజక

మహబూబ్నగర్,అక్టోబర్27(వార్త మిర్రర్):

స్వచ్ఛ భారత్ పితామహుడు,143 స్కూల్స్ నిర్మించి విద్య యొక్క ప్రాధాన్యతను చాటిచెప్పిన మహనీయుడు, మూఢనమ్మకాలను పారద్రోలి దళితులను చైతన్య పరిచిన దళితోద్ధారకుడు సంత్ గాడ్గే బాబా మహారాజ్ విగ్రహాలను ఊరూరా పెట్టాలని నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు సి.రాజు, జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్,పట్టణ అధ్యక్షులు సి.నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే పీఏ ఎల్లంగారి భారత్,నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక బీ ముఖ్యఅతిథులుగా ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.చంద్రమౌళి హాజరయ్యారు . ఈసందర్భంగా జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ మహారాష్ట్ర అమరావతి జిల్లా షేణగావ్ గ్రామంలో సక్కుబాయి ,ఝింగరాజి దంపతులకు 23 ఫిబ్రవరి 1876 నడేబూజీ జన్మించారు. నిరక్షరాస్యుడైన డేబూజీ 143 స్కూల్స్,అనాదాశ్రమాలు, వసతి గృహాలు, బాలిక పాఠశాలలు , కుష్టు రోగులకు చికిత్స,గోశాలలు నిర్మించారు.అనేక కీర్తనలతో ప్రజలను చైతన్యవంతులను చేసేవారు ముఖ్యంగా "గోపాలా గోపాల దేవకి నందన గోపాల" అనే కీర్తన ప్రాచుర్యంలో ఉన్నది. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సంత్ గాడ్గే బాబాను తన గురువుగా ప్రకటించుకున్నారు.అంతటి గొప్ప వ్యక్తి సంత్ గాడ్గే బాబా మహారాజ్ కు భారత రత్న ఇచ్చి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా నాయకుల సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ ,జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్, పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడెలయ్య నాగేష్,పట్టణ ఉపాధ్యక్షులు బాలు బండార్, ఉద్యోగ సంఘం నాయకులు సతీష్,సభ్యులు గోపాల్ ,యాదయ్య, నరసింహ, జెలనీల యాదయ్య, కందనోల్ తిరుమలయ్య, జెలానీల నవీన్, ఎస్ కేశవులు, శ్రీశైలం, కొత్తపల్లి నరసింహ తదితరులు హాజరయ్యారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 27 (వార్త మిర్రర్):



యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్ట పట్టణం మున్నూర్ కాపు ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు మాట్లాడుతూ 1993 బ్యాచ్ విద్యార్థులను చూస్తే ఎంతో ఆనందంగా వుంది తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఎంతో వున్నతి స్థితికి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు మీ పిల్లలు కూడా ఉన్నత శిఖరాలు అధి రోహించాలి అన్నారు చదువు ఎప్పటికీ అయినా ఉపయోగ పడుతుంది చదువు లేకపోతే మనిషి జీవితం వృధా అవు తుంది విద్యార్థి క్రమశిక్షణ తో చదువుతో ముందడుగు పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భువనగిరి శ్రీనివాస్ తాళ్లపల్లి నాగారాజు కోడూరి రాజు కాశీ మల్లేష్ ఆరుట్ల కిషోర్ మిర్యాల దుర్గాప్రసాద్ పండరి డాక్టర్ నరసింహ అన్నందాస్ సీతారాం సంజీవ మౌలాలి అజయ్ శ్రీధర్ సురేష్ కొన్నె వెంకటేష్, నాగరాజు నీల పోశెట్టి ఆరే శ్రీధర్,సుడుగు శ్రీనివాస్ రెడ్డి, చిత్తర్ల కృష్ణ, నరేందర్, నరసింహ, నవీన్, బలరాజ్, విద్యార్థినిలు నాగమణి, భానులత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టడం హర్షనీయం

### -సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి-

మందమర్రి అక్టోబర్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి



ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ లోని జయశంకర్ విగ్రహం సమీపంలోని కంపెనీ క్వార్టర్ పక్కన ఖాళీ స్థలాన్ని కబ్జా కాకుండా సింగరేణి యాజమాన్యం స్థలం చుట్టూ కంచె వేసి సంరక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయం అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకట స్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్ లు హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.క్వార్టర్ ని అనుకుని ఉన్న కొంత స్థలంలో యూనియన్ జెండాను నిలపడం జరిగిందని కార్మిక వర్గం సంక్షేమం, వేతనాల పెరుగుదల వంటి సమస్యల పరిష్కారానికి నిరంతరం తమ యూనియన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దీనిని సింగరేణి, ఇతర రంగాల కార్మికులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు గమనిస్తున్నారని అన్నారు. సిఐటియు ఆఫీస్ పక్కన ఉన్న స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసిన వ్యక్తులకు ప్రజానీకం అండగా లేకపోవడం సంతోషంగా ఉందని, సింగరేణి యాజమాన్యం వెంటనే చొరవ తీసుకొని సంస్థ ఆస్తుల సంరక్షణకు ఏరియా జిఎం,ఎస్టేట్ ఆఫీసర్, సెక్యూరిటీ అధికారులు ముందుండి సింగరేణి ఆస్తులను సంరక్షించారని అధికారులను వారు అభినందించారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న స్థలాలను కబ్జా కాకుండా కార్మిక వర్గానికి ఇచ్చే విధంగా యజమాన్యం ప్రయత్నాలు కొనసాగించాలని కోరారు.కార్మికుల సొంతింటి కల నెరవేర్చే విధంగా యూనియన్ ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కాంటాక్ట్ కార్మికులకు,పదవి విరమణ పొందిన కార్మికులకు ఖాళి స్థలాలను ఇంటి నిర్మాణానికి కేటాయించి సొంతింటి కళ నెరవేర్చాలని దీని కోసం ప్రతి కార్మికునికి 250 గజాలు స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.కబ్జా రాయుళ్లు తమ యూనియన్ మీద బురద చల్లి పక్క త్రోవ పట్టించే విధంగా ప్రయత్నాలు చేసిన వారికి ప్రజలు, కార్మికులు తగిన బుద్ధి చెప్తారని,తమ పోరాటం కార్మికులు, ప్రజల సంక్షేమం కోసమే తప్ప మా స్వార్థం కోసం కాదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వద్లకొండ ఐలయ్య లు పాల్గొన్నారు.

# డిండి మత్స్యశాఖ అధికారి ఇష్టరాజ్యం

**ఆయన ఒక నియంత ఎవరు మాట వినని సీతయ్య**

**డిండి మత్స్యశాఖ అధికార పీఠంపై తిష్ట వేసి కూర్చున్నా కమిషన్ల అధికారి**

**గంగపుత్రలను ముంచేసిన ప్రభుత్వ సునామి**

**డిండి మత్స్యశాఖ అధికారి మారయ్య**

డిండి అక్టోబర్ 27 వార్త మిర్రర్ :




నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మత్స్యశాఖ కార్యాలయ అధికారి మారయ్యా గత కొన్ని సంవత్సరాలుగా డిండి మత్స్యశాఖ కార్యాలయ అధికారిగా ఎటువంటి బదిలీలకు తావు లేకుండా అక్కడే తిష్టవేసి కూర్చోవడం ఆయనకే చెల్లింది. మొదటగా డిండి మత్స్యశాఖ కార్యాలయ అధికారి గా బాధ్యతలు చేపట్టిన ఆయన మత్స్యశాఖ కార్యాలయ పరిధిలోని మండలాలకు చెరువులకు, చెరువుల సొసైటీలకు అధికారిగా వ్యవహరించిన ఆయన గత ప్రభుత్వాల అండదండలతో జిల్లాలో మొత్తంగా 11 మండలాలకు మత్స్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టి 57 సొసైటీలకు 57 చెరువులకు తిరుగులేని మత్స్యశాఖ అధికారిగా ఎవరి మాట వినని సీతయ్య.డిండి మత్స్యశాఖ అధికారి మారయ్య...ప్రతినిత్యం ప్రభుత్వ విధిని ఎటువంటి మచ్చ లేకుండా జిల్లాలో 11 మండలాలకు సేవలందిస్తూ 57 సొసైటీలకు 57 చెరువులకు తన కష్టార్జితాన్ని తన కష్టాన్ని ఎంతో ఆసక్తిగా సంబంధిత కార్యాలయాలకు వెళ్లకుండా పనిచేస్తున్నానని అనుకుంటూ ప్రభుత్వం ఇచ్చే జీతాలను అందుకుంటున్న ప్రభుత్వ మత్స్యశాఖ ను ఎప్పటికప్పుడు జిల్లాలో మొదటి స్థానంలో ఉంచడానికి రోజులో ఉండే 24 గంటలకు 24 గంటలు పని చేస్తున్న శ్రామికుడు కనీసం కార్యాలయంలో కంపు కొడుతున్న పట్టించుకోని సౌమ్యుడు జిల్లాలో 11 మండలాలలో పనిచేస్తున్న నిత్య శ్రామికుడు డిండి మత్స్యశాఖ కార్యాలయంలో ఆయనకు కేటాయించిన సీటులో ఏ ఒక్కరోజు దర్శనమియని మత్స్యశాఖ అధికారి.గత ప్రభుత్వాల అండదండతో అందరి సహకారాలతో డిండి మండల మత్స్యశాఖ ను కమిషన్లతో ప్రభుత్వ ఖజానాను నింపకుండా ఆయన ఖజానాను మాత్రం నింపుకున్న ఘనుడు డిండి మత్స్యశాఖకార్యాలయానికి హాజరుకాని నియంత ప్రశ్నించే గొంతుక పట్ల నిరంకుశత్వం నిర్లక్ష్యం వీడని విధులకు హాజరు కాకుండా ఏదో ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్నానని మాటలు చెప్పే మాయల మాంత్రికుడు డిండి మత్స్యశాఖ అధికారి.గంగపుత్రులను గడిచిన కొంతకాలంలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు ప్రభుత్వాలు కృషిచేసిన వారికి ముందుండని మత్స్య శాఖ అధికారి వారిని ఎప్పటికప్పుడు కమిషన్ల కోసం వలలు వేసిన ఘనుడు డిండి మత్స్యశాఖ అధికారి.డిండి మత్స్య శాఖ కార్యాలయం శిథిలావస్థలో ఉన్న, కనీసం కార్యాలయ బోర్డు ముక్కలవుతున్న పట్టించుకోని అసమర్థత మత్స్యశాఖ అధికారి ఆయన పని మీద పెట్టే శ్రద్ధ కార్యాలయ అభివృద్ధికి పెట్టడం లేదు కనీసం ఆయన జీతం తీసుకుంటున్న కార్యాలయంలో ఆ శాఖకు సంబంధించిన గంగపుత్రులు కానీ సొసైటీ మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చలేని అసమర్థత ప్రభుత్వ ఉద్యోగి, ఏనాడూ ఏ రోజు ప్రభుత్వం కేటాయించిన సీటూ లో ఉండని అధికారి మొత్తంగా కార్యాలయానికి తాళం వేసి కార్యాలయాన్ని మూసివేసిన ఏకైక ప్రభుత్వ ఉద్యోగి మత్స్యశాఖ అధికారి..




## బహుజన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న పందిరి జ్యోతి

### బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును అందుకున్న ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ చైర్మన్

దేవరకొండ అక్టోబర్ 27 వార్త మిర్రర్ ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో సేవలను అందించిన సొసైటీ చైర్మన్ పందిరి జ్యోతి కు జాతీయ బహుజన సాహిత్య అకాడమీ వారు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును ఆదివారం నాడు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పందిరి జ్యోతి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతినిత్యం పేదవారికి అండగా సొసైటీ తరపున సేవలను అందిస్తూ వారికి అండగా నిలుస్తూ అంచలంచలుగా సొసైటీ ఎదగడంలో ఎంతో కృషి చేశానని ఆమె తెలిపారు. రాబోవు కాలంలో ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని పేదవారికి అవసరమైన కార్యక్రమాలను చేపడతామని వారికి మరింత అండగా నిలుస్తామని ఆమె తెలియజేశారు. ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆమె తెలియజేశారు. తన సేవలను గుర్తించి జాతీయ బహుజన సాహిత్య అకాడమీ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యశ్రీ మల్లిక్ బీసీ సంఘ నాయకులు అవార్డు కమిటీ మెంబర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన యూత్ ఫర్ సొసైటి టీమ్

మందమర్రి అక్టోబర్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని 3వజోన్ లో నివాసముండే నిరుపేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు అండగా నిలిచారు.ఆదివారం మూడవ జోన్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన తంగెళ్లపల్లి రాజేందర్ చారి అనేక నెలలుగా పక్షవాతంతోబాధపడుతున్నాడు.అసలే పేదరికం అందులో అనారోగ్యం బారిన పడటంతో ఇల్లు గడవడం భారంగా మారింది.కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా బియ్యం నిత్యావసర సరుకులు అందించారు.రాజేందర్ చారి కి భార్య పుష్పలత ,ఒక కూతురు ఒక కొడుకు ఉన్నాడు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు పాల్గొన్నారు.



## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### -విహెచ్పిఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ -

మందమర్రి అక్టోబర్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజాస్వామ్యానికి తొలిమెట్టు ఓటరు అని ప్రతి ఒక్క పట్టబద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు గల శ్రీ వెంకటేశ్వర ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ వద్ద పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఉన్నత విద్యావంతులు సామాజిక దృక్పథం కలిగిన వారిని ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాలని కోరారు.ఈ సందర్భంగా 150 మంది ఉన్నత విద్యావంతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్ర మంలో సొత్కు సుదర్శన్,పాత వీరస్వామి, రామటెంకి దుర్గరాజు, కుమారస్వామి, ముల్కల రాజేంద్రప్రసాద్, సాదుల విద్యాసాగర్, ఎండి ఆఫీస్,తోట గౌరయ్య,గాజుల శం కరయ్య, చంద్రకాంత్,బైరాజు శ్రీనివాస్,లక్ష్మణ్, దేవి నరసయ్య, నతారి రాజేందర్, రాగుల సతీష్, ఎండి ముజాహిద్, పాల్గొన్నారు



## సమాజ సేవలో మున్నూరుకాపులు ముందుండాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27

సమాజ సేవలో మున్నూరుకాపులు ముందుండాలని, దేశానికి అన్నం పెడుతున్నది రైతులేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్హాల్ లో 36వ పటేల్స్ నెట్వర్క్ పెన్ బిజినెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా నుంచే కాక మున్నూరుకాపు కులానికి చెం దిన రాజకీయ, సామాజిక, వ్యవసాయ, వ్యాపార, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇందులో ప్రతినిధులున్నా రని, నైపుణ్యాలను, అనుభవాలను పంచుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య నారాయణ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అశోక్ కుమార్, కృష్ణానందరెడ్డి, అంజయ్య, కటుకం రవి, రాము, వెంకటనారాయణ, వెంకటేశ్వర్రావు, రవికుమార్, గంగారెడ్డి పాల్గొన్నారు.

## నాగార్జున నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కృష్ణ





కాప్రా,వార్త మిర్రర్,అక్టోబర్ 27:నాగార్జున కాలనీ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నామాల కృష్ణ, యావపురం రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఆదివారం కాలనీ అసోసియేషన్ ఎన్నికల కన్వీనర్ గా వ్యవహరించిన ఉప్పల లక్ష్మీకాంతయ్య, ఎలక్షన్ ఆఫీసర్ ఎమ్ఎస్ చారిలు ఈ మేరకు ప్రకటన చేశారు. అధ్యక్షులుగా నామాలకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా యావపురం రవి, కోశాధికారిగా బి.శ్రీకాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎం.కరుణాకర్ రెడ్డి,బి.గోపాల్ యాదవ్, ఎం. మహేందర్ గౌడ్,సహాయ కార్యదర్శులుగా ఎం.శ్రీశైలం,సయ్యద్ సాదిక్, నాగరాజుగౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా సాయి వివేక్,వెంకటేష్ గౌడ్,జాంగిర్ పాషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అందరం సమిష్టిగా కలిసి మెలసి పనిచేసి నాగార్జున నగర్ కాలనీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాలనీలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.తమకు బాధ్యతలు అప్పజెప్పిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, నరసింగరావు,చిత్తయ్య,వెంకటేష్ ముదిరాజ్,బాల్ నరసింహ, వెంకన్న,విజయభాస్కర్,విష్ణు సాయి ప్రసాద్,సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్
## రాపర్తి సురేష్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన
## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్-మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిషోర్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ భాగ్యనగరంలో మూర్తి విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేట్ కళాశాల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్– ఉషశ్రీ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హాజరయ్యారు రాపర్తి సురేష్ గౌడ్ నూతన నివాసంలో గోవుతో నూతన గృహప్రవేశం చేయించి అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం, హోమం నవగ్రహాలకు శాంతి పూజలు నిర్వహించారు రాపర్తి సురేష్ గౌడ్ –ఉషశ్రీ రాపర్తి సాన్విక గౌడ్ రాపర్తి కీతీయగౌడ్ ఈ కార్యక్రమంలో రాపర్తి సురేష్ గౌడ్ కుటుంబ సభ్యులు, రాపర్తి బుచ్చయ్య, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్, ప్రముఖ యువ వ్యాపారవేత్త రాపర్తి సంతోష్ కుమార్ గౌడ్,లింగస్వామి గౌడ్ –సరిత బంధువులు స్నేహితులు కొండ గిరి గౌడ్, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, నూతన గృహప్రవేశంలో పాల్గొని అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సంస్థన్ గ్రామా అభివృద్ధే మా లక్ష్యం : ఉప్పల లింగస్వామి
## నారాయణపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల సుస్థిర అభివృద్ధే లక్ష్యమని, ప్రణాళికా బద్దమైన కార్యచరణతోనే నారాయణ పూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి చేస్తామని అన్నారు కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ లో అండర్ డ్రైనేజీ పనులను ప్రతి గల్లీకి సిసి రోడ్లను పారిశుధ్యం మెరుగుదల, తాగునీటి సమస్యలు లేకుండా, అన్ని రంగాలలో గ్రామాన్ని రాజన్న నాయకత్వంలో అభివృద్ధి చేస్తామని దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా గ్రామంలో అధిక శాతం నిరుపేదలకు అందిస్తామనిఅన్నారు ఉప్పల లింగస్వామి



## పద్మశాలి సేవా సంఘం
## హైస్కూల్ కాలని నూతన కార్యవర్గ ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘము హైస్కూల్ కాలని నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్టెకోల భాస్కర్, కోశాధికారిగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మామిడాల నాగభూషణం, కార్యదర్శిగా అనుమల్ల వెంకటరమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని కాలని కులసభ్యులు బోగ రాము, బోగ రాజేశం, మోర శంకర్, మోర భూమేష్, తాటిపాముల విశ్వనాథం, మోర నాగరాజు, సంకె లక్ష్మినారాయణ తదితరులు అభినందించారు.



## డాక్టర్ రాజా రమేష్ ను పరామర్శించిన దివాకర్ రావు

మందమర్రి అక్టోబర్ 27(విజయక్రాంతి) బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ తండ్రి గొడిసెల రాజలింగు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కరీంనగర్ లోని డాక్టర్ రాజా రమేష్ స్వగృహంలో ఆదివారం ఆయనను పరామర్శించారు. అనంతరం రాజలింగు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ కేంద్ర కమిటీ నాయకులు బడికెల సంపత్,నాయకులు ,మద్దెల శంకర్, పర్వతాలు బిఆర్ఎస్ నాయకులు మేడిపల్లి మల్లేష్,మజార్ లు పాల్గొన్నారు.

# రూ. 28కోట్లతో కేజీహెచ్ క్యాన్సర్ విభాగం ఆధునీకరణ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద

విశాఖపట్నం వార్త మిర్రర్ స్థానిక కింగ్ జార్జి ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య చికిత్సను అందజేస్తున్నామని ఇందులో భాగంగా క్యాన్సర్ విభాగాన్ని ఆధుణీకరించినట్లు కేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు.ఆదివారం 30వ వార్డు సాలిపేట కమ్యూనిటీ హాల్లో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రొమ్ము క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ శివానంద్ మాట్లాడారు. కేజీహెచ్ లోని క్యాన్సర్ విభాగంలో 28 కోట్ల రూపాయల వ్యయంతో అధునాత న సాంకేతిక పరికరాలు సి. టి సిములెటర్ మరియు బ్రాఖీ థెరపీ,లినాక్ మెషిన్లను సమకూర్చుకోగలిగినట్లు చెప్పారు.దీని సాయంతో క్యాన్సర్ వ్యాధికి మెరుగైన చికిత్సను అందజేస్తున్నామని ఐదు నుండి పది లక్షల రూపాయలు ఖర్చు కాగల వైద్యంకు ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందజేస్తున్నామని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రొమ్ము క్యాన్సర్ను మొదటి లేదా రెండో దశలో గుర్తించినట్లయితే వ్యాధి పూర్తిగా నయం కానుందని చెప్పారు చైతన్య స్రవంతి వాలంటీర్లు పాఠశాలల్లో అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి రొమ్ము క్యాన్సర్ పై పిల్లలకి చైతన్యం కల్పించాలని కోరారు.రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో నొప్పి ఉన్నా లేకపోయినా మెమోగ్రామ్ పరీక్ష చేయించుకున్నట్లైతే వ్యాధి నిర్ధారణ కానుందని తెలిపారు. అక్కచెల్లెళ్ల కోసం త్వరలో రొమ్ము క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని దీన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు. కేజీహెచ్ క్యాన్సర్ విభాగం హెడ్ డాక్టర్ పాండురంగ కుమారి మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు విరివిగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధిని నిర్ధారిస్తున్నామని క్యాన్సర్ నాలుగు స్టేజిల్లో ఉంటుందని మొదటి రెండు దశల్లో వ్యాధిని గుర్తిస్తే నయం అవుతుందన్నారు. మహిళలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రొమ్ముల్లో గడ్డలు ఏర్పడిన సందర్భంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. చైతన్య స్రవంతి సేవా సంస్థ అధ్యక్షులుడాక్టర్ షరీన్ రహమాన్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా వివిధ వ్యాధులపై ఉచిత వైద్య. శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు ఎయిడ్స్, థైరాయిడ్ రొమ్ము క్యాన్సర్ పై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసామని అనుమానం వస్తే మహిళలు ఏమాత్రం ఆశ్రద్ధ వహించకుండా స్క్రీనింగ్ చేసుకున్నట్లయితే వ్యాధి నిర్ధారణ అవుతుందని అందుకు తగిన చికిత్స ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.రొమ్ము క్యాన్సర్ ను నిర్లక్ష్యం చేయరాదని ప్రతీ ఏటా అక్టోబర్ నెలలో ఈ క్యాన్సర్ పై మహిళల్లో అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొమ్ము క్యాన్సర్ లక్షణాల బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ, రుకీయబాను, శారద.అనసూయ తదితరులు పాల్గొన్నారు.






## అహిల్యా బాయి ఘాట్ గా నామకరణం - ఘాట్ పరిశుభ్రత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 27

ఇందూర్ జిల్లా కందకుర్తి గ్రామంలో గోదావరి, మంజీరా, హరిద్ర నదుల త్రివేణి సంగమం యొక్క ఘాట్ కి అహిల్యా బాయ్ హొల్కర్ ఘాట్ యని నామకరణం చేశారు. అహిల్యబాయి హొల్కర్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో కార్యకర్తలు, గ్రామస్థులు నదీ ఘాట్ ల పరిశుభ్రతకి నడుంకట్టారు.1725 నుండి 1795 మధ్యకాలంలో లోకమాత అహిల్యబాయి హొల్కర్ దేశమంతటా 150 కి పైగా దేవాలయాల,ఘాట్ ల పునరుద్ధరణ జరిపింది. తెలంగాణలోని కందకుర్తి గ్రామంలోని త్రివేణి సంగమం లో అహిల్యా బాయి హొల్కర్ ఒక శివాలయం నిర్మించినట్లుగా చరిత్ర తెలియచేయటమే కాకుండా ఇక్కడి ప్రజలు బలంగా నమ్ముతారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం వివిధ కార్యక్రమాల యోజన జరిపి కందకుర్తి కేంద్రంగా లోకమాత అహిల్యా బాయి భావాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సమరసత వేదిక సంకల్పించింది. ఈ ఘాట్ శుద్ధి కార్యక్రమంలో ఘాట్ కమిటీ అధ్యక్షులు మైత్రి సురేష్, దేవాలయం కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్ గంగరాజు, ఉప సర్పంచ్ యోగేష్, సమరసత వేదిక కార్యదర్శి సుజన్ రెడ్డి, విజయ్, కన్వీనర్ గంగనర్సయ్య, వెక్టర్ కళాశాల లెక్చరర్ గజానన్, చెన్న కేశవ సేవా సమితి సహాయ కార్యదర్శి దేవోల్లా గోవింద్, శిశు మందిర్ ప్రధాన ఆచార్య ఆర్మూర్ సతీష్, సాయి కుమార్ ఉమ్మడి నగేష్, ఆచార్య రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## బీచ్ లో “విక్టరీ ఎట్ సి” స్థూపం పై అద్భుతంగా లేజర్ షో నిర్వహణ
## అధిక సంఖ్యలో వీక్షించిన ప్రజలు, బీచ్ సందర్శకులు
## జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు

విశాఖపట్నం వార్త మిర్రర్ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అక్టోబర్ 27 (ఆదివారం) సాయంత్రం 7 గంటలకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బీచ్ వైఎంసిఎ సమీపాన “ విక్టరీ ఎట్ సీ “ స్థూపముపై సౌండ్ మరియు లేజర్ ప్రదర్శన అద్భుతంగా నిర్వహించడం జరిగిందని , అధిక సంఖ్యలో ప్రజలు, బీచ్ సందర్శకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి. శివప్రసాద్ రాజు శుక్రవారం ప్రదర్శన వద్ద పేర్కొన్నారు.

ఈ లేజర్ షోలో 1971 నౌకాదళం యుద్ధం మరియు విశాఖ నగరం యొక్క పాత్ర, యుద్ధ వీరుల సాహసాల తో పాటు దేశ చరిత్ర ను తెలిపే విధంగా అద్భుతమైన లేజర్ షో ఆదివారం నిర్వహించడమైనదన్నారు. ఈ కార్యక్రమం మూడు సంవత్సరాల పాటు జీవీఎంసీ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఆదివారం ప్రజల వీక్షణార్థం ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఇండియన్ నేవీ సహకారంతో ఇది రూపకల్పన చేయగా జీవీఎంసీ స్మార్ట్ సిటీ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు ,బీచ్ సందర్శకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడం చాలా ఆనందంగా ఉందని ఇది విశాఖపట్నం ప్రాముఖ్యతను,దేశ చరిత్రను తెలిపే విధంగా ఈ లేజర్ షో నురూపొందించడమైనదని ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఈరోజు ఈ లేజర్ షో నిర్వహణకు సహకరించిన పోలీస్ యంత్రాంగానికి, ఇండియన్ నేవీ వారికి జీవీఎంసీ కమిషనర్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ప్రధాన ఇంజనీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అజిత , అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) రాజ్ కమల్, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, సహాయక ఇంజనీర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ పరిశ్రమల శాఖ
## సంప్రదింపుల కమిటీ సభ్యులుగా పెద్దపల్లి ఎంపీ వంశీ
## - హర్షం వ్యక్తం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

మందమర్రి, అక్టోబర్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిత్వ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను నియమించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా వంశికృష్ణ ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదివారం జయశంకర్ చౌరస్తా వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో చేపట్టాల్సిన మార్పులు చేర్పుల గురించి ఎంపీల సూచనలు సలహాలు తీసుకోవడానికి కమిటీలు ప్రభుత్వానికి ఉపయోగపడతాయని అన్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, రంజిత్ గౌడ్, బూడిద శంకర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీలో ప్రజలందరూ సభ్యత్వం తీసుకుంటున్నారు....మేకల సారంగపాణి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 27.... భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా బౌద్ధ నగర్ డివిజన్లో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి శక్తివంతమైన పార్టీ బిజెపి అని, ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని రానున్న ఎన్నికలలో తెలంగాణలో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని సారంగపాణి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని సికింద్రాబాద్ లో నంబర్ వన్ స్థానంలో బిజెపి సభ్యత్వం కొనసాగుతుందని సారంగపాణి అన్నారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, రెక్కడితే గాని డొక్కాడని పేద ప్రజలందరూ కాంగ్రెస్ పై పెట్టుకొని ఆశలన్నీ నీరుగారిపోయాయని అవినీతి పార్టీగా కాంగ్రెస్ పార్టీ మారిపోయిందని ఇక జన్మలో కాంగ్రెస్ కు ప్రజలు ఓటు వేయరని సారంగపాణి అన్నారు. వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున సభ్యత్య నమోదులో అందరు కలిసి కృషి చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, కందటి నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, మనోజ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల డిమాండ్లను నెరవేర్చాలి
## - వెంకన్న యాదవ్, అంజయ్య

మిర్యాలగూడ, అక్టోబర్ 27 :–( వార్త మిర్రర్ ప్రతినిధి)

వికలాంగుల హక్కుల పోరాట సమితి (వైహెచ్పిఎస్) నియోజకవర్గ ముఖ్య నాయకుల, భవిష్యత్ కార్య చరణ సమావేశానికి ముఖ్యఅతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ విహెచ్పిఎస్, ఎండి. అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య మాట్లాడుతూ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వికలాంగులకు రూ.6,016 రూ పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొత్త వెంకన్న యాదవ్ మాట్లాడుతూవికలాంగుల పెన్షన్ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.6,016లు అమలు చేయాలన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ ప్రభుత్వ ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు.యండి అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ2016 చట్టం అమలు చేయాలని, వివాహ ప్రోత్సాహక బహుమతి రూ.5 లక్షలు పెంచాలి. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలన్నారు. 40 శాతం ఉన్న వికలాంగులకు మోటార్ సైకిళ్లు, బ్యాంకు కాన్సెప్ట్ లేకుండా రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. ప్రైవేట్ సంస్థల్లో వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు మేక నాగరాజు, పాల్వాయి సుధాకర్, మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, దర్శనం సైదులు, తాళ్లపల్లి సురేష్, మదన్ మోహన్ నాయక్, రాచూరి సైదులు, జోరిగే గంగాధర్, సుధాకర్, సురేష్, పరమేశ్వరి, తగుళ్ల వెంకన్న, నగేష్, సాజిద్, పి.జగదీష్, కనకం శ్రీను , ఖమర్జ బేగం, జమీల బేగం , సత్యనారాయణ, నజీరుద్దీన్ బాబా పాల్గొన్నారు.